328)సాళంగనాట

ప॥ కౌసల్యానందనరామ కమలాప్తకులాలలయ। భాసురవరద జయపరిపూర్ణరామ ॥

చ॥ మునుప దశరథరాముడవై తమ్ములు నీవు। జనించి తాటక జంపి జన్నము గాచి।
వెనుకొని హరువిల్లు విరిచి సీత బెండ్లాడి। అనుమతి పరశురామునిచే గైకొంటివి ॥

చ॥ సుప్పనాతి శిక్షించి పొరిది ఋషుల గాచి। అప్పుడే ఖరదూషణాదుల గొట్టి।
చొప్పుతో మాయామృగము సోదించి హరియించి। కప్పి హనుమంతు బంటుగా సేసుకొంటివి ॥

చ॥ సొలసి వాలి నడచి సుగ్రీవు గూడుక। జలధి బంధించి లంక సాధించి।
వెలయ రావణు గెల్చి విభీషణుని మన్నించి। చెలగితి వయోధ్యలో శ్రీవేంకటేశుడా ॥